# ఎటిఎంలో సొమ్ము తస్కరించిన మహిళ!



**శ్రీ కాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 14 :**
తొట్టంబేడు, శ్రీకాళహస్తిలోని ఓ ఎటిఎంలో సొమ్ము డ్రాకు సంబంధించి స్వైప్ చేయటం సొమ్ములు రాకపోవటంతో వారు తొందరలో వెళ్ళటం వారు వెళ్ళిన తరువాత సొము లు రావటంతో అక్కడే ఉన్న మరోమహిళకు లాభం చేకూర్చుంది. టౌన్ సిఐ డి.గోపి అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 21వ తేది శ్రీకాళహస్తిలోని పానగల్ స్కిట్ బ్రాంచి ఎటిఎం నందు సొమ్ములు జమ చేయటానికి వచ్చారు. వారు రూ.39వేలు జమ చేసారు. కానీ టెక్నికల్ సమస్య అని పేర్కొనింది. వారు తొందలో వెళ్ళారు. అయితే వెనుకను వేచి ఉన్న -మహిళ లోపలకు రాగా ముందు డిపాజిట్ చేసినవారి సొమ్ములు -రూ.39వేలు వెనక్కు వచ్చాయి. అక్కడే ఉన్న మహిళ సొమ్ములు తీసుకొని వెళ్ళింది. తరువవాత డిపాజిట్ చేసిన వారికి సమాచారం రావటంతో తిరిగి రావటంతో అప్పటికే అంతా ఐపోయింది. సొమ్ములు తీసుకున్న మహిళ పలాయనం చిత్తగించింది. దాంతో బాధితులు వన్టన్ పోలీసులకు పిర్యాదు చేసారు. ఆ మహిళ ఎవరికైనా తెలిస్తే తెలియజేయాలని సిఐ గోపి కోరారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## స్విమ్స్- శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాలలో యం.బి.బి.ఎస్. కోర్సులో అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభం.



**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 14**
శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీ -శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో యం.బి.బి.ఎస్. కోర్సు నందు 2025-26 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది. నీట్ 2025 ;ఎంట్రన్స్ ద్వారా (అల్ ఇండియా కోటా లో) ర్యాంకులను సాధించిన విద్యార్థులు స్విమ్స్-శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు యం.బి.బి.ఎస్. కోర్సులో ప్రవేశం పొందారు. ;కర్నూల్ ;కి చెందిన విద్యార్థిని కుమారి.సాయ శ్రీ నిత్య ; జాతీయ స్థాయిలో 14255 ర్యాంకు సాధించి స్విమ్స్ నందు మొదటి అడ్మిషన్ పొందారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్. వి.కుమార్ గారు మొదటి, ;అడ్మిషన్ ;ఆర్డర్ పత్రాలను విద్యార్థినికి ;అందజేశారు.

# ఏనుగువాడలో అసలు ఏం జరుగుతుంది....?

**వీఆర్వో ప్రభుత్వ అధికారేన... లేక రాజు గారి కొలువులో బంట్రోతా...?**

**ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు చేయడంలో ఎందుకంత కాలయాపన చేస్తున్నారు....**

**రాజు ఇస్తున్న అవినీతి హారతిని రెవెన్యూ అధికారులు కళ్ళకి అద్దుకుంటున్నారు అంటూ విమర్శలు....**

**గ్రామస్థాయి అధికారి ప్రజలకు సేవ చేస్తాడా....లేక రాజుకు భజన చేస్తాడా.....**





**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 14**
తిరుపతి జిల్లా, ఓజిలి మండలం, ఏనుగువాడలో ఎస్.టి కులానికి చెందిన వ్యక్తులను అడ్డుపెట్టుకొని అక్కడున్న ప్రభుత్వ భూములను స్వాహా చేస్తున్నాడు అగ్రకులానికి చెందిన రాజు. ప్రభుత్వ భూమిని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు స్వాహా చేస్తుంటే అక్కడున్న గ్రామస్థాయి రెవిన్యూ అధికారి బెల్లం కొట్టిన రాయిలా చూస్తూ ఉండడం వెనక అంతరార్థం ఏమిటి అంటున్న గ్రామస్తులు.

**రెవిన్యూ శాఖ......??..:** ఓజిలి రెవెన్యూ కార్యాలయం విమర్శలకు కేంద్ర బిందువుగా మారుతుంది. అవినీతి ఆరోపణలతో అనునిత్యం వార్త మాధ్యమాలలో నిలుస్తున్నారు. యధా రాజా తథా ప్రజా అన్న మాటకు నిలువెత్తు నిదర్శనం ఓజిలి రెవెన్యూ కార్యాలయం. అగ్రస్థాయి అధికారులను చూస్తూ కిందిస్థాయి అధికారులు అవినీతి ని అలవర్చుకుంటున్నారు, అంటూ మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఓజిలి రెవెన్యూ కార్యాలయంలో అవినీతి అంతు చూడాలంటే అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈ రెవెన్యూ కార్యాలయం మీద దాడి చేయాలి అంటూ మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ఓజిలి రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారుల అక్రమ సంపాదన పై సమగ్ర విచారణ జరిపించి మాకు న్యాయం చేయాలంటూ మండల ప్రజలు వాపోతున్నారు.

## పల్లకిలో ఊరేగిన శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ఆగస్టు 14**
శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అనుబంధ ఆలయమైన ఊరందూరు గ్రామంలో వెలసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం పల్లకి సేవ కన్నుల పండువగా ఆలయ అర్చకులు, అధికారులు నిర్వహించారు. ముందుగా పల్లకిని వివిధ పుష్పాలతో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఆసీనులు గావించి గ్రామోత్సవం నిర్వహించారు.

## శ్రీకాళహస్తి పురవీధులలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ









**శ్రీ కాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 14**
శ్రీకాళహస్తిలో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ బీజేపీ రాష్ట్ర కార్య దర్శి కోలా ఆనంద్, బీజేపీ నేత సామంచి శ్రీనివాసులు ఆధ్వర్యంలో యువత, విద్యార్థులు ర్యాలీ చేశారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా తీర్చిదిద్దే కృషిలో మనందరం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు దేశభక్తిని చాటుకోవాలన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన




**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 14**
శ్రీకాళహస్తి భాస్కర్ పేట మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళా చట్టాల గురించి విద్యార్థి దశ నుంచి తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. స్కూల్కి వచ్చే దారిలో ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 14 :**
స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బృందావనాన్ని తలపించేలా పాఠశాల ఆవరణ అంతా అలంకరించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు మరియు గోపికల వేషధారణలో వచ్చి అందరిని అలరించారు. అద్భుతమైన అలంకరణతో శ్రీకృష్ణునికి పూజని నిర్వహించి, ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ఉట్టిని కొట్టించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రూపా దేవి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఈ భూమిపైన తల్లి గర్భం నుంచి జన్మించి జీవించినటువంటి మహోన్నతుడు, అపార మేధావి, కర్తవ్యాన్ని బోధించే గురువు, నిత్య ఆరోగ్యంతో ఉండేందుకు సూచనలు చెప్పిన గొప్ప వైద్యుడు. శ్రీకృష్ణుడు మనకు నేర్పించిన ధర్మం ఏ మతానికి సంబంధించినది కాదు అది మానవ జీవితం అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎ.జి.ఎం సురేష్ మాట్లాడుతూ మానవ మనుగడను నిర్దేశించే మార్గదర్శి అయినటువంటి భగవద్గీతను మనకు అందించినటువంటి గొప్ప మహనీయుడు శ్రీకృష్ణుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అమ్మాజీ, ఇన్చార్జులు కల్పన, వాసంతి, ఎ.ఓ.సురేష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావును సన్మానించిన టిడిపి నేతలు



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 14**
నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ దేవస్థానం కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన సందర్భంగా నానాబాల సుబ్బారావు ను గురువారం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్డులో గల నానబాల సుబ్బారావు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలసిన తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బిరదవాడ నారాయణ, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లాం రవి,జిల్లా యువత అధికార ప్రతినిధి మిడతా సూరి బాబు,పట్టణ యువత నాయకులు సాయి రామ్ చౌదరి లు నానబాల సుబ్బారావు కు శాలవాలు కప్పి,పూలమాలలు వేసి,సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్గా నియమితులైన నానబాల సుబ్బారావు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కావలి పెన్ పవర్ ఆర్సీ ఇంచార్జ్ ఆగస్టు 14**
కావలి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి - శ్రీదేవి చౌదరి దంపతుల కుమార్తె అఖిల రాజ్ నిశ్చితార్థ వేడుక కార్యక్రమం పట్టణంలోని గాయత్రీ నగర్ ఎస్ఎంకే కళ్యాణ మండపంలో గురువారం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బీద మస్తాన్ రావు, పలువురు ఎమ్మెల్యే లు, అధికారులు పాల్గొన్నారు. కావలి పట్టణం ఏపి స్ట్రీట్ కు చెందిన బిల్లా నరసింహారావు - బాల కోటమ్మ దంపతుల కుమారుడు నవీన్ వివాహం టిటిడి కళ్యాణ మండపంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దగదర్తి మండలం కట్టుబడిపాలెంకు చెందిన నర్సింగు శ్రీనివాసులు - లక్ష్మీ దంపతుల కుమార్తె దీప్తి వివాహం నెల్లూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, జలదంకి శ్రీహరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# కష్టాల్లో ఉన్న ప్రజలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి -బాపట్ల ఆర్డిఓ గ్లోరియా

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 14**

బాపట్ల:విపత్తులు వచ్చిన సమయంలో కష్టాల్లో ఉన్న నిరుపేదలను ప్రతి ఒక్కరూ ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆర్డిఓ గ్లోరియా పిలుపునిచ్చారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో గిరిజన కుటుంబాలకు ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ షలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి చేతుల మీదగా ఆహార పొట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్నేహితులందరూ కలిసి పేదలను ఆదుకోవడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులలో ఏటువంటి పనులు చేసుకోలేని పేదలకు ఆహార పొట్లాలు అందించి వారి ఆకలి తీరుస్తున్నారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్



సభ్యులను అభినందిస్తున్నామన్నారు. తహసిల్దార్ షలీమా మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు చేదుడుగా నిలుస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలుస్తున్న స్నేహితులను అభినందిస్తున్నామని, తమ చేతుల మీదుగా పేదలకు ఆహార పొట్లాలు అందించడం సంతోషంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, భీమా కోటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు, యాలవల శ్రీనివాసరావు, తన్నీరు గోపి,షేక్ సుభాని, సిహెచ్ వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, శ్రీనివాసరావు, కే రవి,తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ముందస్తు సహాయక చర్యలు

**-తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు**






**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 13**

భట్టిప్రోలు మండల పరిధిలో ని పెదలంక, పెసరలంక, చింతమోటు గ్రామాలకు వరద ముంపు పొంచి ఉన్న నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారి మండల రెవెన్యూ అధికారి మేకా శ్రీనివాసరావు తక్షణ సహాయక చర్యలలో భాగంగా వరద బాధితులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు గురువారం పలు ప్రాంతాలను పరిశీలించడం జరిగింది.వరద బాధితుల పునరావాస కేంద్రాలుగా భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు, టి.ఏం.రావు ఉన్నత పాఠశాల రెండిటిని గుర్తించడం జరిగింది. ముందస్తుగా పునరావాస కేంద్రాలకు కావలసిన విద్యుత్ దీపాలను,వంట సామాగ్రిని,జనరేటర్ కు కావలసిన ఇంధనమును ఏర్పాటు చేసుకోవడం జరిగిందని విలేకరుల సమావేశంలో తహ సిల్దార్ మేకా శ్రీనివాసరావు తెలిపారు.తహసిల్దార్ వెంట ఇన్చార్జి ఆర్ఐ పి శివరామకృష్ణ వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ అవార్డును మరియు భారత సేవా రత్న నేషనల్ అవార్డును అందుకున్న యన్నం సురేష్

**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 14**

భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళిత ఉద్యమకారుడు యన్నం సురేష్ గురువారం పలు అవార్డులను అందుకున్నాడు. హైదరాబాద్ కళాభారతి లో నీతి ఆయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే నిర్ధారించబడిన,మనం ఫౌండేషన్ వారు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకు ని కల్చరల్ ప్రోగ్రామ్స్ జి అవార్డు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యన్నం సురేష్ వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి ఈ సంస్థ వారు ఆయనకు "భారత సేవారత్న"నేషనల్ అవార్డు 2025, మరియు గౌరవ "డాక్టరేట్"అవార్డు 2025 అందించారు. యన్నం సురేష్ గత రెండు దశాబ్దాలుగా ఎస్ సి, ఎస్ టీ, బి సి,మైనార్టీల సమస్యలపై పోరాటాలు చేస్తూ మరియు వై.పి. రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ వైస్ చైర్మన్ గాను, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గాను, గ్రామస్థాయి నుండి మహాసభ వరకు ఉన్న పలు పదవులను నిర్వహించి పలువురి మన్నన లను పొందారు.





# పులివెందుల ఫలితాలతో జగన్ రెడ్డి పతనం మొదలు -ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.14**

పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజాస్వామ్యాన్ని బతికించిన టీడీపీ. పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగటంతో, తన ఓటమిని ముందే పసిగట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసహనంతో చంద్రబాబును దూషిస్తూ మాట్లాడుతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసారని, ఇప్పటికే తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసారని, ఇది ఎన్డీయే కూటమితోనే సాధ్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. చంద్రబాబు పై జగన్ రెడ్డి చేసిన మాటలు అసహనానికి, ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజల న్యాయమైన తీర్పును తట్టుకోలేని వ్యక్తి ఈ విధంగా విరుచుకుపడతాడని, ఇది వైసీపీ పతనానికి, ఆయన వ్యక్తిత్వానికి సంకేతమని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలను పక్కనబెట్టి, కక్షసాధింపు రాజకీయాలు, కేసులు పెట్టడం, ప్రతిపక్ష నేతలను జైలుకు పంపడం, అవినీతి కుంభకోణాలు, కుటుంబపరంగా విభేదాలు సృష్టించడం – ఇవన్నీ జగన్ పాలనలో జరిగిన ఘోరాలు అని గళ్ళా మాధవి తీవ్రంగా విమర్శించారు. "ప్రజలు



ఇక మిమ్మల్ని నమ్మి మోసపోరని, 2029లో కాకుండా, వచ్చే ఎన్నికలకే మీరు ప్రజల తీర్పుతో రాజకీయంగా కనుమరుగు అవ్వటం ఖాయమని" అంటూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు.

# చిరంజీవి పుట్టినరోజుని సేవాతత్పరతా దినోత్సవంగా ప్రకటించాలి - ఆళ్ళ హరి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 14**

ప్రముఖ సినీ నటులు , కొణిదెల చిరంజీవి పుట్టినరోజైన ఆగస్టు 22 వ తారీఖుని సేవా తత్పరతా దినోత్సవంగా ప్రకటించాలని రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీనివాసరావుతోటలోని పీకలవాగు కట్ట మీద నివసిస్తున్న పేదలకు నిత్యావసర సరుకులు , బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ సినిమా నటుల అభిమానులంటే కేవలం జేజేలు కొట్టడానికో , కలెక్షన్ రికార్డ్ ల కోసమో కాకుండా వారిని సమాజ సేవ వైపు నడిపించిన ఘనత ప్రపంచ సినీ జగత్తులో ఒక్క చిరంజీవికి మాత్రమే దక్కుతుందన్నారు. గతంలో రక్తదానం చేయాలంటే ఎంతో భయపడేవారని , అలాంటి పరిస్థితుల్లో రక్తదానంపై ప్రజల్లో అవగాహన తీసుకురావటమే కాకుండా తన అభిమానుల్ని ప్రాణదాతలుగా చిరంజీవి మార్చారని కొనియాడారు. బ్లడ్ బ్యాంక్ , ఐ బ్యాంక్ లను నెలకొల్పడమే కాకుండా అవయవ దానంపై సైతం చిరంజీవి చేస్తున్న విస్తృత ప్రచారం సత్ఫలితాలనిస్తుందన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా , ఎలాంటి ఆపద కలిగినా మొదట స్పందించేది చిరంజీవి అభిమానులేనన్నారు. సినీ పరిశ్రమలోనూ , ప్రకృతి వైపరీత్యాలలోనూ , కరోనా వంటి మహమ్మారి ప్రాణాలు తీస్తున్న సమయంలోనూ చిరంజీవి, అయన అభిమానులు చేసిన , చేస్తున్న సేవల్ని పరిగణనలోకి తీసుకొని ఆగస్టు 22 వ తేదీన సేవాతత్పరతా దినోత్సవంగా ప్రకటించాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి షేక్ మెహబుబ్ బాషా , 22 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు చింతకాయల వెంకట సాయి , సయ్యద్ చాంద్ , నండూరి స్వామి , తేజ తదితరులు పాల్గొన్నారు.





# స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పౌరసరఫరా శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ నరసరావుపేట రాక....

**జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి - నరసరావుపేట ఇంచార్జి సయ్యద్ జిలాని**

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 14**

నేడు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో పౌరసరఫరా శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పర్యటన ప్రభుత్వ లాంఛనాలతో జాతీయ జెండా ఆవిష్కరణ చేయును అని తెలిపిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి - నరసరావుపేట ఇంచార్జి సయ్యద్ జిలాని. జండా వందనం కార్యక్రమానికి పౌరసరఫరా శాఖ మంత్రివర్యులు నాదెండ్ల



మనోహర్ ఉదయం 7 గంటలకు నరసరావుపేటకు విచ్చేయుచున్న సందర్భంలో వారికి స్వాగతం పలుకుతూ సభా ప్రాంగణం వరకు ర్యాలీగా వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా సయ్యద్ జిలాని కోరారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు మరియు అభిమానులకు అందరూ ఉదయం 7 : 00 గంటలకు నరసరావుపేట జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి అక్కడ నుండి ర్యాలీగా వెళ్లి పౌరసరఫరా శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్క.

## కుష్టు వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛంద సంస్థల సహకారం అభినందనీయం బాపట్ల జిల్లా డిఎంహెచ్ఓ విజయమ్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్ట్ 14**

బాపట్ల పట్టణ బేతనీ కాలనీలో 130 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు ఏపీ స్టేట్ లెప్ర సొసైటీ వారి సహకారంతో దోమతెరలను బాపట్ల జిల్లా లెప్రసీ మరియు టీబీ, హెచ్ఐవి అధికారి గారైన మహమ్మద్ సాదిక్ గారితో కలిసి పంపిణీ చేశారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో లెప్రా సొసైటీ ప్రతినిధి నాగరాజు డిపిఎంఓలు యు వి సుబ్బరాజు, డి శ్రీనివాసరావు, సచివాలయం ఏఎన్ఎం శ్రీదేవి ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి

**మద్దులూరి మహేంద్రనాథ్**





**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 14**

79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రతి ఒక్కరూ దేశ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని చీరాల టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అన్నారు. ముందస్తు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన, దేశ స్ఫూర్తి, సమరయోధుల త్యాగఫలాలను వివరించారు. నేటి యువత భారత స్వతంత్ర చరిత్రను తప్పక తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య ఆర్డీవో చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ రషీద్ అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు స్కూల్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 14**

చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాలతో గవిని వారి పాలెం పిట్టువారిపాలెం తోడవారిపాలెం కౌరవారిపాలెం పంచాయతీల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వేరుశెనగ పంట పొలాలను పరిశీలించిన వైఎస్ఆర్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి వేరుశనగకు ఇంకా 20 రోజుల సమయం ఉండగా చేయాలలో నీరు నిలబడటం వలన కాయలు కుళ్ళిపోతాయి అనే భయంతో రైతులు చేలను పీకి వేస్తున్నారు ఎంతో కొంత వస్తుందని ఆశతో అలా చేస్తున్నారు ఒక్కో ఎకరానికి పెట్టుబడి 50,000 దాకా అయినది ఈ విధముగా జరుగుట వలన రైతులు చాలా నష్టపోయే పరిస్థితి వచ్చింది కనుక చాలా బాధాకరం రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి వ్యవసాయ అధికారులు ఆయా గ్రామాలలో పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారాన్ని రైతులకు అందించవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగ అధ్యక్షులు కావూరు రమణారెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 14**

కందుకూరు పబ్లిక్ స్కూల్" లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుని, గోపికల వేషధారణలో అలరించారు. విద్యార్ధులు ఉట్టి కొట్టె కార్యక్రమంలో ఆనందంగా పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు డి. బాలబ్రహ్మం శ్రీకృష్ణాష్టమి యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి వేణుగోపాల్ , అకాడమిక్ డైరెక్టర్ టి పద్మావతి ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్స్ ఫర్డ్ స్కూల్‌లో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 14**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు నందు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో గురువారం ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు శ్రీకృష్ణుడు, గోపికల చక్కటి వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ లీలలన్నీ లోక కళ్యాణం కోసమని, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసమని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ ప్రపంచానికి గీతను బోధించిన శ్రీకృష్ణుడు సర్వజనులకు మార్గదర్శకుడయ్యాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్ బి.నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంగోల్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రియాజ్ కలసిన షరీఫ్

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 14**

ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ ను పొదిలి కి చెందిన ముల్లా షరీఫ్ కలుసుకున్నారు. గురువారం నాడు షరీఫ్ ఒంగోలు లోని రియాజ్ ను కలసి పుష్పగుచ్చం అందజేసి తన శుభాకాంక్షలు తెలియజేశారు. షేక్ రియాజ్ తో షరీఫ్ కు ఎంతో కాలం నుండి చక్కటి స్నేహబంధం ఉంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని షరీఫ్ ఒంగోలు పట్టణంలోని రియాజ్ ను కలవడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని షరీఫ్, రియాజ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ తనయుడు ముళ్ళ మన్సూర్, షేక్ మహమ్మద్, ఒగ్గు హేమరాజు తదితరులు పాల్గొన్నారు.





# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### రాళ్లపాడు చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం -భారీ సంఖ్యలో ట్రాక్టర్లతో ర్యాలీ

### 31,853 రైతులకు 22.29 కోట్లు జమ -స్వయంగా ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్యే ఇంటూరి





















**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 14**

కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మార్కెట్ యార్డ్ వరకు జరిగిన అన్నదాత సుఖీభవ ట్రాక్టర్లు ర్యాలీలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుంచి ఎద్దుల బండి పై ఎమ్మెల్యే అక్కడికి నియోజకవర్గ నలుమూలల నుంచి విచ్చేసిన రైతులతో కలిసి ట్రాక్టర్లతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ పామూరు రోడ్ జంక్షన్ మరియు ఎన్టీఆర్ బొమ్మ అంకమ్మ తల్లి గుడి మీదగా మార్కెట్ యార్డ్ వరకు కొనసాగింది. ముందుగా ర్యాలీలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ నాయకులు రైతులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి ఎమ్మెల్యే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతులను ఉత్సాహపరిచారు. ర్యాలీ అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభలో ముందుగా ఇటీవల చనిపోయిన నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, కందుకూరు మండల రైతు అధ్యక్షులు గోగినేని శివరామయ్య కి పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతు సంక్షేమ కూటమి ప్రభుత్వ ఆశయమని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కొక్కటిగా ప్రజలకు అందిస్తున్న సందర్భంలో రైతులకు మొదటి విడతలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక్కొక్క రైతు కథలు 7000 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. కందుకూరు నియోజకవర్గం లో 31,853 రైతులకు 22.29 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు సబ్సిడీపై డ్రోన్లు, యంత్ర పరికరాలు ఇచ్చి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన మంచి పనికి రైతులకు ఇంత భారీగా తరలివచ్చినందుకు రైతులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.కందుకూరు ప్రజల జీవనాడి రాళ్లపాడు ప్రాజెక్టు కు గత ఐదు సంవత్సరాలలో కనీసం గేటుకు గ్రీసు కూడా పెట్టలేని పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వం ఉందని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో ఈ సీజన్లో చివరి ఆయకట్టు వరకు నీరు అందించే బాధ్యతను కూటమి ప్రభుత్వంలో తాను తీసుకుంటున్నారని ఎమ్మెల్యే రైతులకు తెలియజేశారు.గతంలో జగన్ రెడ్డి 15000 ఇస్తామని చెప్పి కేవలం కొంతమందికే ఇచ్చారని రైతుల విషయంలో కూడా పార్టీలు చూశారని విమర్శించారు.గత 5 సంవత్సరాలలో జగన్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని, ఏ నాడు రైతుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో రైతులు అమరావతి రాజధాని కోసం 33,000 ఎకరాలు భూమిని ఇస్తే వారిని ఏ విధంగా ఇబ్బంది పెట్టాడు ప్రజలందరూ చూశారని విమర్శించారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల ఫలితాల్లో అక్కడ పులి అని చెప్పుకునే జగన్ రెడ్డి పిల్లిలా మారారని జెడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు పై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయో పులివెందుల ప్రజలు చూశారన్నారు, ప్రతి ఒక్క ఓటరు తమ ఇప్పుడే స్వాతంత్రం వచ్చిందని చెబుతున్నారంటే అక్కడ మొన్నటివరకు ఎంత దారుణమైన పరిస్థితిలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చున్నారు.జగన్ రెడ్డి తాతకాలం నుంచి ఇక్కడ నియంత్రత్వ పోకడలతోనే ఎన్నికలు జరిగాయని ఇప్పుడు అసలైన ఎన్నికలు జరిగాయని అందుకే వైసిపి దారుణంగా ఓడిపోయిందని విమర్శించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని పథకాలను అమలు చేస్తున్నామని, ఇప్పటికే సంవత్సరానికి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం పథకం, రైతులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులు ఖాతాలో జమ చేశామని, రేపు ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నామని చెప్పుకోవడానికి ఎంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, బిజెపి పార్టీ నాయకులు ఘట్టమనేని హరిబాబు, జనసేన పార్టీ నాయకులు గోకరాజు మదన్, కొణిదెల శీను, మండల రైతు అధ్యక్షులు మద్దెల రామారావు, గుత్తా మాలకొండయ్య పార్టీ నాయకులు నార్నె రోశయ్య, అల్లం వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, నాదెళ్ల వెంకట రమణయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, గొంది నర్సింగరావు రావుల రవి, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, బద్దిపూడి శికామణి నియోజకవర్గంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు వార్డు అధ్యక్షులు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సంస్కృతి స్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 14**

పట్టణం లోని గుర్రం వారి పాలెం లోని శ్రీ సంస్కృతి పాఠశాలలో ముందస్తుగా గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది చిన్నారులతో చిన్ని కృష్ణుడు, గోపికల వేషదారణలో కృష్ణుని ప్రతిమకు ప్రత్యేక పూజలు చేసి, పొంగలి, అటుకులు, బెల్లం నైవేద్యంగా సమర్పించి, కృష్ణుని ప్రతిమను ఊయలలో వేసి చేత వెన్న ముద్ద చెంగల్వ పూదండ అని పాడుతూ ఊయల ఊపటం విద్యార్థులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో నృత్యాలు చేశారు. చివరిగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఛైర్మెన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, భక్తి శ్రద్ధలతో శ్రీ కృష్ణ జన్మాష్టమి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం వస్తుందని, కలియుగంలో కల్మషాలను హరించి, పుణ్యాలను ప్రసాదించే పర్వదినమని, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశా నిర్దేశం చేశారని తెలియ జేసి విద్యార్థులకు తల్లిదండ్రులకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేంద్ర కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభా రాణి, అకడమిక్ కో-ఆర్డినేటర్ శకుంతల, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియ జేశారు.

## నూతన బార్ పాలసీ విధానం అమలు

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 14**

ప్రభుత్వం నూతన బార్ పాలసీ ప్రవేశపెట్టినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయం నందు ఆసక్తి ఉన్న బార్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ నూతన విధానంలో 50వేల లోపు జనాభా ఉన్న పట్టణాల్లో బార్ల ఫీజు 35 లక్షలు, 50 వేల నుండి 5 లక్షల వరకు జనాభా ఉన్న పట్టణాల్లో 55 లక్షల రూపాయలు, 5 లక్షల పైబడిన పట్టణాల్లో 75 లక్షల రూపాయలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. అప్లికేషన్లను ఆన్లైన్ పద్ధతిలో, హైబ్రిడ్ పద్ధతిలో అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. దరఖాస్తు చేసుకుందుకు ఐదు లక్షల రూపాయలు ఫీజు 10000 ప్రాసెసింగ్ ఫీజు గా నిర్ణయించడం జరిగిందన్నారు. బార్లను డ్రా పద్ధతిలో ఇవ్వటం జరుగుతుందని ఫీజు నాన్ రిఫండబుల్ అని తెలిపారు. గీత కార్మికులకు 10 శాతం బార్లను ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా తర్వాత ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

